
వాంకిడిలో భక్తజనం

ఓం..శివోహం

- కన్నులపండువగా మహాశివరాత్రి
- జిల్లా వ్యాప్తంగా శివాలయాల్లో భక్తుల రద్దీ
- ఈసుగాం, వాంకిడిలో ఆలయాలకు పోటెత్తిన జనం
- పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే హరీష్‌బాబు దంపతులు
- జాతరను సందర్శించిన ఎస్పీ సురేష్‌కుమార్
- జాతరకు ప్రత్యేక బస్సులు
- మొక్కులు తీర్చుకున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆసిఫాబాద్ రూరల్, మార్చి 8: మహాశివరాత్రి పర్వ దినాన్ని పురష్కరించుకొని శుక్రవారం జిల్లాలోని శివా లయాలు భక్తుల రద్దీతో కిటకిటలాడాయి. ఉద యం 5గంటల నుంచి ఆలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజ లు ప్రారంభించారు. శివుని దర్శనం చేసుకోవడా నికి అయన కటాక్షం పొందడానికి ప్రతి ఆలయంలో వందలాది సంఖ్యలో భక్తులు బారులు తీరారు. జిల్లా కేంద్రంలోని సందీప్‌నగర్‌లో గల శివాలయంలో శివ కల్యాణం కన్నుల పండువగా జరిగింది. ప్రజలు పెద్ద ఎత్తున శివ కల్యాణానికి హాజరయ్యారు. ఆలయ కమి టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ప్రధానవీదుల గుం డా ఉత్సవవిగ్రహల భారీర్యాలీ నిర్వహించారు. అలాగే పెద్దవాగు ఒడ్డున గల బాలేశ్వర ఆలయం కూడా భక్తులతో కిటకిటలాడింది.

మండలంలోని చిర్రకుంట, బూర్గుడ, గుండి గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చిర్రకుంట, బూర్గుడ శివాలయాలలో శివకల్యాణం, పల్లకీ ఊరేగింపు, రథోత్సవం అలరించింది. బూర్గుడ, గుండి శివాలయాల వద్ద అన్నదానం నిర్వహించారు. గుండి గ్రామంలోని శివాలయంలో శివరాత్రి వేడుకల ను పురష్కరించుకొని నిర్వహించిన లక్కీడ్రాలో మొద టి బహుమతి స్కూటీని వాంకిడి మండలకేంద్రానికి చెందిన జవాజీ సురేష్ గెలు పొందారు. ఆసిఫాబాద్ ఆర్టీసీ డీపో ఆధ్వర్యంలో వాంకిడి, కాగజ్‌నగర్, రెబ్బెన మండల కేంద్రాలలో జరిగే శివరాత్రికి ప్రత్యేక బస్సు లు నడిపారు. అయా కార్యక్రమాల్లో ఎంపీపీ మల్లి ఖార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలువేరి వెంకన్న, గాదవేణి మల్లేష్, మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలోని చికిలి నదీ తీరాన గల శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. వాంకిడి మండలం నుంచే కాకుండా ఆసిఫాబాద్, కెరమెరి, రెబ్బెన, మహారాష్ట్ర సరిహద్దులోని రాజురా, లక్కడకోట్, దేవాడ, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి శివకేశ వుని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. శివాల య ప్రాంగణంలో నిర్వహించిన జాతరకు వివిధ ప్రాంతాల నుంచి జనం పోటెత్తడంతో ఆలయ ప్రాంగ ణం జనసంద్రమైంది. మధ్యాహ్నం పెద్దసంఖ్యలో భక్తులు హాజరుకావడంతో శివకేశవులను దర్శించేం దుకు గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చింది. భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమి టీ ఆధ్వర్యంలో సదుపాయాలు కల్పించారు. బీజే వైఎం ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు పంపిణీ చేశారు. సా యంత్రం 5 గంటలకు నిర్వహించిన రథోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో జరిపారు. ఎస్పీ సురేష్‌కుమార్, డీఎస్పీ సదయ్య, వాంకిడి జడ్పీటీసీ అజయ్‌కుమార్ ఎంపీపీ ముండె విమలాబాయి. వాంకిడి సీఐ శ్రీనివాస్, వాంకి డి, కెరమెరి ఎస్సైలు సాగర్, విజయ్‌కుమార్, ఆలయ కమిటీ చైర్మన్ గాదే ప్రవీణ్ ప్రత్యేక పూజ లు చేశా రు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ శ్రీనివాస్, ఎస్సై సాగర్ ఆధ్వర్యంలో భారీ పోలిసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ పట్టణం, మండలంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగా యి. భక్తులు ఉదయమే మొక్కులు తీర్చుకునేందుకు వచ్చారు. ఈసుగాం శివమల్లన్న ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ హరీష్‌బాబు దంపతులు పూజలు చేసేందుకు వచ్చారు. ఆలయ కమిటీ వారు పూర్ణకుంభంతో స్వాగ తం పలికారు. అనంతరం శివలింగానికి పూజలను చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించారు. ఎస్పీ సురేష్ కుమార్ ఏర్పాట్లపై ఆరా తీశారు. శివమ ల్లన్న స్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. కాగజ్‌నగర్ మున్సిపాల్టీతో పాటు సిర్పూరు (టి), కౌటాల, బెజ్జూరు, ఆసిఫాబాద్, రెబ్బెన, భీమిని, దహెగాం మండలాలకు చెందిన భక్తులు స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణా రావు, నాయకులు, కార్యకర్తలు భక్తులకు అన్న దానం చేశారు. కాంగ్రెస్‌పార్టీ నాయకుడు రావి శ్రీనివాస్ తాగునీటిని పంపిణీ చేశారు. పలు స్వచ్ఛందసంస్థల ఆధ్వర్యంలో భక్తులకు పండ్లు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

మాజీ ఎమ్మెల్యే కోనప్ప పూజలు

ఈసుగాం శివమల్లన్న ఆలయంలో శుక్రవారం సా యంత్రం మాజీ ఎమ్మెల్యే కోనప్ప పూజలు నిర్వహిం చారు. శివలింగానికి క్షీరాభిషేకం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట సతీమణి రమాదేవి ఉన్నారు.

బెజ్జూరు: మండలంలోని రంగనాయక శివాల యం, హనుమాన్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. మండల కేం ద్రంలో జాతర ఘనంగా ప్రారంభమైంది. జాతరలో అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచారసభ, శక్తిడైరీ ఆధ్వర్యంలో సుధాకర్ గౌడ్, వెంకటరమణ, రవి కాంత్, శ్రీనివాస్, సురేష్ మజ్జిగ పంపిణీ చేశారు, కాగజ్‌నగర పట్టణానికి చెందిన వ్యాపారి మంగిలాల్ అసవా ఆధ్వ ర్యం లో పులిహోర పంపిణీ చేశా రు. అందుగులగూడ శివ మల్లన్న గుట్ట వద్ద ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయిదు జంటలకు వివాహాలు జరిపించా రు. భక్తులకు మజ్జిగ, పులిహార పంపిణీ చేశారు.

సిర్పూర్(యు): మండలకేంద్రంలోని మహదేవ్ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. మహగాంలో భజనలు, కీర్తనలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు వినిపిం చారు. అదే విధంగా మహగాం గురుదేవ్ ఆశ్రమం ఆధ్వర్యంలో శనివారం ఉచిత సామూహికవివాహలు నిర్వహించనున్నామని నిర్వా హకులు తెలిపారు.

సిర్పూర్(టి): మండలకేంద్రంలోని శివాలయంలో తెల్లవారు జామునుంచే భక్తులు పూజలు నిర్వహిం చారు. అలాగే బాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయం లో, టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోడ్సా పెన్‌గంగా వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. ఉపవాస దీక్షలు పాటించారు.

రెబ్బెన: మండల కేంద్రంలో శివరాత్రి పండుగను భక్తులు ఘనంగా నిర్వహించారు. నంబాలలోని దుర్గా పూర్ శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించు కొని జాతర నిర్వహించారు. మండలాలతోపాటు తాం డూరు, ఆసిఫాబాద్, మంచిర్యాల, బెల్లంపల్లి నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చారు. భక్తుల సౌకర్యార్థం జాతర కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

చింతలమానేపల్లి: మండలంలోని కర్జవెల్లి ముస లమ్మ గుట్ట శివాలయం శుక్రవారం భక్తుల శివనామ స్మరణతో మార్మోగింది. ఉదయం నుంచే భక్తులు శివా లయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధ్వజారోహణ, శివలింగా నికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. శివపల్లి ఆటవీ ప్రాంతంలో ఉన్న శివాలయంలో భక్తులు ప్రత్యేక పూ జలు నిర్వహించారు. కర్జవెల్లి శివాలయంలో క్రియే టింగ్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భక్తులకు మంచి నీటిని పంపిణీ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

కౌటాల: మండలంలో తాట్‌పల్లి, తుమ్మిడిహెట్టి, సదాశివపేట శివాలయం, కంకాలమ్మ ఆలయాల్లో ఘనంగా శివరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. శివ రాత్రి సందర్భంగా ఉపవాస దీక్షలు చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలానికి ఆను కుని ఉన్న ప్రాణహిత, పెన్‌గంగానదుల్లో పుణ్యస్నానా లు ఆచరించారు. ముఖ్యంగా తాట్‌పల్లి వద్ద నది మధ్యలో గల కుర్తా (దీపం)లో ఆలయం ఉండడంతో తెలంగాణ, మహా రాష్ట్రల నుంచి భక్తులు పెద్ద సంఖ్య లో తరలివచ్చా రు. నది పరివాహకప్రాంతం కావడం తో కౌటాల సీఐ సాదిక్ పాషా, ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో బందో బస్తు నిర్వహించారు. అనంతరం శివ పార్వతుల కల్యాణం జరిపించారు.

జైనూర్: మండల పరిధిలోగల పట్నాపూర్ సిద్ధేశ్వ ర్ సంస్థాన్‌లో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలుతు సద్గురు పూలాజీబాబా సతీమణి ఇంగ్లే ద్రుపదబాయి, బాబా తనయుడు ఇంగ్లే కేశవ్‌రావ్, వామన్‌రావ్ ఇంగ్లే, మాజీఎంపీ రాథోడ్‌రమేష్ జెండాకు ప్రత్యేకపూజలు చేశారు. అనంతరం తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రా ల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు పదినిమిషాల పాటు ధ్యానం చేశారు. సుమారు 6వేలమంది భక్తు లు హాజరు కాగా చివరిరోజు శనివారం సుమారు 10వేల మంది భక్తులు రావచ్చని సిద్ధేశ్వర్ సంస్థాన్ చైర్మన్ కేశవ్‌రావ్ ఇంగ్లే తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత ఈశ్వర్, కరీంనగర్ డీటీడీవో గంగారాం, విద్యుత్ ఉన్నతాధికారి శేవరావ్, గ్రామపటేల్, మాగాడె రంగారావ్, మాగాడె దాదరావ్, కార్యదర్శి దుక్రె సుభాష్, ఆడె రమేష్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి పల్లకీ ఊరేగింపు

కెరమెరి: మండలకేంద్రంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా నిర్వహించే వెంకటేశ్వర స్వామి పల్లకీ ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శివాలయంలో మొదలైన శోభాయాత్ర నెహ్రూనగర్‌లోని బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వరకు కొనసాగింది. దారిపొడవున భాజాభజంత్రీలతో సందడినెలకొంది. మహిళలు మంగళహారతులతో శోభయాత్రకు స్వాగతం పలికా రు. అలాగే స్థానిక శివాయలంలో సైతం శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అలాగే గోయ గాం, అనార్‌పల్లిలో శివాలయ నిర్వహణ కమిటీ ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టి అన్నదానం చేశారు.

దహెగాం: మండలంలోని అయినం, కుంచవెల్లి, లగ్గాం, దహెగాం గ్రామాలతోపాటు పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో రుద్రాభిషేకం, ప్రత్యేకపూజలు, శివపార్వతుల కల్యాణం నిర్వహిం చారు. అలాగే శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉప వాసదీక్షలు ఇంటి ముందర అఖండ దీపాన్ని వెలిగించి జాగరణ చేశారు.


వాంకిడి జాతర


చింతలమానేపల్లిలో ధ్వజారోహణ చేస్తున్న భక్తులు


ఈసుగాంలో పూజలు నిర్వహిస్తున్న ఎస్పీ సురేష్ కుమార్


ఈసుగాంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే హరీష్‌బాబు దంపతులు


భక్తులకు అన్నదానం చేస్తున్న జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు


దహెగాంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఆసిఫాబాద్ చిర్రకుంటలో స్వామివారి కల్యాణం


ఈసుగాం ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే కోనప్ప దంపతులు


బెజ్జూరు అందుగులగూడలో సామూహిక వివాహాలు జరిపిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు


ఆసిఫాబాద్ బూర్గుడలో జరిగిన కల్యాణంలో పాల్గొన్న భక్తులు


రెబ్బెన మండలం నంబాల శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీపీ సౌందర్య

రేపటి ప్రపంచం మహిళలదే: జీఎం



శ్రీరాంపూర్, మార్చి 8: రేపటి ప్రపంచం మహిళల దేనని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. ఆర్కే8 డిస్పెన్సరీలో శుక్రవారం మహిళా దినోత్సవం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా కేక్‌కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం వివిధ క్రీడాంశాలలో గెలుపొందిన మహిళలతోపాటు ఉత్తమ ఉద్యోగిను లను సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తరు వాత సింగరేణి సంస్థలో మహిళలు అత్యధికంగా ఉద్యోగాలు పొందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమం లో ఏఐటీయూసీ బ్రాంచ్‌కార్యదర్శి బాజీసైదా, అధి కారులసంఘం అధ్యక్షుడు కె వెంకటేశ్వర్ రెడ్డి, ఎస్ వోటు జీఎం వి పురుషోత్తమరెడ్డి, డీజీఎం(పర్సనల్) అరవిందరావు, డిప్యూటీ సీఎంవో డాక్టర్ రమేష్‌బాబు, వైద్యులు మురళీధర్, వేదవ్యాస్, లోక్‌నాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో వివిధ గనులు, విభాగా లపై ఉత్సవాలు నిర్వహించారు. సమావేశంలో మహిళా కార్మికులతోపాటు యూనియన్ నాయకులు కె వీరభద్రయ్య, ముష్కె సమ్మయ్య, అఫ్రోజ్‌ఖాన్, నర్సింగరావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో..

ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో వివిధగనులు, విభా గాలపై ఉత్సవాలు నిర్వహించారు. సమావేశంలో మహిళా కార్మికులతోపాటు యూనియన్ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్, జెట్టి శంకర్‌రావు, సీహెచ్ భీం రావు, గరిగె స్వామి, కలవేన శ్యామ్, తిరుపతి రాజు, సమ్మిరెడ్డి, వియ్‌పాల్‌రెడ్డి, భీమ్ రవి, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట: మండలంలోని కాసిపేట గనిపై శుక్ర వారం మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. గనిమేనేజర్ అల్లావుద్దీన్ మహిళా కార్మికులను ఘనంగా సన్మానిం చారు. ఆయన మాట్లాడుతూ మహి ళలు అన్నిరంగాల్లో రాణించాలన్నారు. కార్య క్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచ్ కార్య దర్శి దాగం మల్లేష్, రక్షణాధి కారి సునీల్, స్వేరోస్ రాష్ట్ర కోకన్వీనర్ బన్న లక్ష్మణ్‌దాస్, సంక్షేమాధికారి మీర్జాగోస్, జిషాన్, అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

రెబ్బెన: గోలేటి సీఈఆర్ క్లబ్‌లో అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం రవి ప్రసాద్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండటం శుభపరిణామమ న్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలు పొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ ఏరియాఆసుపత్రి ఏసీ ఎంవో ఉషారాణి, సేవాసమితి ఉపాధ్యాక్షురాలు నళిని నరేందర్, సేవాసమితిసీనియర్‌సభ్యులు సొల్లు లక్ష్మి, కుందారపు శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.


ఆర్కే8 డిస్పెన్సరీలో ఉద్యోగిని సన్మానిస్తున్న జీఎం, అధికారులు

కార్యకర్తలకు అండగా ఉంటా

- మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

కౌటాల, మార్చి 8: కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో ఆయన తనను కలుసుకున్న కార్య కర్తలనుద్దేశించి మాట్లాడారు. కార్యకర్తల అభీష్టం మేరకు నడుచు కుంటానని, కార్యకర్తలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా నియోజకవర్గ అభివృద్ధికి హామీ ఇచ్చారని, ముఖ్యంగా గుండాయిపేట వద్ద వంతెన నిర్మాణానికి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ నానయ్య, కుమరం మాంతయ్య, బ్రహ్మయ్య, వసంత్, తదితరులు ఉన్నారు.


కౌటాలలో కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మరియు మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అత్తింటి వేధింపులే కారణమని ఫిర్యాదు



మహేందర్(ఫైల్)

దండేపల్లి, మార్చి 8: దండేపల్లి మండలం వెల్లనూర్ గ్రామానికి చెందిన గడికొప్పుల మహేందర్ (27) అత్తింటి వేధింపులు భరించలేక పురుగుల మందు తాగగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహేందర్‌కు 5ఏళ్ల క్రితం నస్పూర్ కాలనీకి చెందిన సూరం లచ్చయ్య కూతురు స్నేహితతో వివాహం జరుగగా, వారికి ఒక కుమారుడు ఉన్నారు. యేడాదిన్నర క్రితం దంపతుల మధ్య మనస్పర్ధలు రావడంతో స్నేహిత కొడుకుతో కలిసి పుట్టిం టికి వెళ్లింది. భర్త మహేందర్‌తోపాటు కుటుంబసభ్యులు వేధిస్తున్నారని పోలీసుస్టేషన్‌లో స్నేహిత ఫిర్యాదు చేయడంతోపాటు కోర్టులో మెయింటెనెన్స్ కేసు పెట్టింది. అంతే కాకుండా ఈనెల 5న మహేందర్‌పై యువతి, వారి కుటుంబసభ్యులు దూషిస్తూ చంపుతామని బెదిరించినట్లు మృతుడి కుటుం బసభ్యులు తెలిపారు. దీంతో మనస్తాపం చెందిన మహేందర్ అదేరోజు సాయంత్రం పొలంలో పురుగుల మందు తాగాడు. అనంతరం ఇంటికి వచ్చి పురుగుల మందు తాగానని కుటుంబసభ్యులకు చెప్పాడు. వెంటనే లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల సూచన మేరకు కరీంనగర్ ఆసుప్రతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. మృతుడి తండ్రి గడికొప్పుల లచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్‌వో శ్యాముల్ పౌల్ తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

తాండూర్, మార్చి 8 : తాండూర్ గ్రామపంచాయతీలో శుక్రవారం సీసీ రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.4 లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఎంపీటీసీ శంకర్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దబోయిన శంకర్, ధుర్గం మహేందర్,సత్యనారాయణ, చంద్రయ్య, రఘు, శివ పాల్గొన్నారు.

వేములవాడలో కన్నుల పండువగా మహాశివరాత్రి వేడుకలు

వేములవాడ, మార్చి 8: వేములవాడ రాజరాజేశ్వరస్వామివారి క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఆపదమొక్కుల దేవుడు రాజరాజేశ్వరస్వామివారి పుణ్యక్షేత్రం మహాశివరాత్రి సందర్భంగా శివనామ స్మరణతో మార్మోగింది. మహాశివరాత్రి పర్వదినం రోజున భక్తులు తమ ఇష్టదైవమైన రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకుని తరించారు. ఉదయం నుంచి ఉపవాసం పాటించి రాత్రంతా జాగరణ చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వేములవాడకు తరలివచ్చారు. ఆలయ కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించి ధర్మగుండంలో పవిత్ర స్నానాలు ఆచరించారు. అనంతరం సర్వదర్శనం, ప్రత్యేక దర్శనం క్యూలైన్ల ద్వారా ఆలయంలోకి చేరుకుని రాజరాజేశ్వరస్వామివారిని దర్శించుకున్నారు.

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
సెంట్రల్ మాల్ - పంజాగుట్ట 10.00am
ఫోరమ్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

SUPER HIT నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


SUPER HIT నేడే చూడండి



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
సినిమాస్ - ముసారాంబాగ్ 10.55am
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.45pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

SUCHIN CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల



SRI LAKSHMI PICTURES 9885291789

SUPER HIT నేడే చూడండి



సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ఫోరమ్‌మాల్ - కూకట్‌పల్లి 10.15am
సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35am
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.55am
నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.25am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.30am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40pm
ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీనివాస టాకీస్ - నర్సాపూర్ 11.00,2.00,6.00,9.00

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

విద్యార్థిని అభినందించిన కలెక్టర్



కలెక్టర్‌కు హెల్మెట్‌ను అందజేస్తున్న విద్యార్థి

మంచిర్యాల కలెక్టరేట్, మార్చి 8: హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని స్మార్ట్ హెల్మెట్‌ను తయారుచేసిన మంచిర్యాల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న వెన్నంపల్లి సాయిసిద్ధాంత్‌ను శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ హెల్మెట్ లేనిదే వాహనం స్టార్ట్ కాకుండా ద్విచక్ర వాహనదారులను ప్రమాదాల బారి నుంచి కాపాడాలనే ఉద్దేశ్యంతో స్మార్ట్ హెల్మెట్‌ను తయారు చేయడం అభినందనీయమన్నారు. స్మార్ట్ హెల్మెట్‌ను ధరించకపోతే ద్విచక్ర వాహనం స్టార్ట్ కాకుండా వాహనానికి హెల్మెట్ సెన్సార్‌ను అనుసంధానం చేశానని విద్యార్థి వివరించాడు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బెల్లంపల్లి, మార్చి 8 : శివాలయం సబ్‌స్టేషన్‌లో మరమ్మతు కారణంగా పట్టణంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెల్లంపల్లిబస్తీ, ఎండీ ఖాసీంబస్తీ, బూడిదగడ్డబస్తీ, శంషీర్‌నగర్, హనుమాన్‌బస్తీ, రాంనగర్, ఇంక్లైన్‌బస్తీ, బాబుక్యాంపు, సుభాష్‌నగర్, శాంతిఖని, 65 డీప్ ఏరియాల్లో విద్యుత్ ఉండదని తెలిపారు.

నీటి వినియోగ సామర్థ్యంలో ఎస్టీపీపీకి అవార్డు



అవార్డు అందుకుంటున్న ఎస్టీపీపీ అధికారి

జైపూర్, మార్చి 8: జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్‌గా అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ స్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రదానోత్సవంలో జైపూర్ విద్యుత్ కేంద్రానికి బెస్ట్ నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అందజేశారు. 500 మెగావాట్లపై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేటు రంగ విద్యుత్ కేంద్రాల్లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం అవార్డును సాధించడంపై సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్ ఈఅండ్‌ఎం సత్యనారాయణ రావులు హర్షం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పాదతకతకు తక్కువ నీటిని ఉపయోగించడానికి సింగరేణి యాజమాన్యం వినూత్నమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుందన్నారు. హైడ్రోబిన్ సిస్టం విని యోగించడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉంటుందన్నారు. ఐఆర్ఈడీ మాజీ డైరెక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా ఈ అవార్డును చంద్రలింగం అందుకున్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



మహిళలను సన్మానిస్తున్న వాకర్స్ క్లబ్ నాయకులు

ఏసీసీ, మార్చి 8: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి సమీపంలో మహిళలను ఘనంగా సన్మానించారు. చెప్పులు కుట్టుకుని జీవనం సాగించే పోశమ్మ, ఆసుపత్రిలో ఆయాగా పనిచేస్తున్న దుర్గమ్మ, ఇండ్లలో పనులు చేసే సావిత్రిలను గర్మిళ్ల వాకర్స్ క్లబ్ నాయకులు సన్మానించారు. ముగ్గురు మహిళల భర్తలు చనిపోయినప్పటికీ కష్టపడి పనిచేస్తూ పిల్లలను పెద్ద చేసి కుటుంబాలను పోషిస్తున్నారని పేర్కొన్నారు. మధుసూదన్‌రావు, శ్రీనివాస్, మల్లేష్, సత్యనారాయణరెడ్డి, తిరుపతి పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని జన్నారం, రేండ్లగూడ గ్రామాల్లో శుక్రవారం మహిళ దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షప్రధాన కార్యదర్శులు ముజఫార్‌ఆలీఖాన్, మేకల మాణిక్యం, ఎంపీటీసీ మమతకరుణాకర్, పం కజ, లావణ్య, శంకర్, అజర్, వసీం, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే జన్నారంలో కాంగ్రెస్ మహిళ నాయకురాలు ఎల్ల లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో 50 మంది మహిళలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సుభాష్‌రెడ్డి, రిజాయుద్దీన్,మోహన్‌రెడ్డి, పసివుల్లా, రాజన్నపద్మారావులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా చూడాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్

బెల్లంపల్లి, మార్చి 8: ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా అధికారులు చూడాలని ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆర్డీవో హరికృష్ణ, ఏసీపీ రవికుమార్‌తో కలిసి మాట్లాడారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, కబ్జాకు గురైన భూములను సైతం రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకుంటారన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు.

బస్టాండ్‌లో ఫీడింగ్ రూం ప్రారంభం



చెన్నూరు, మార్చి 8: చెన్నూరు బస్టాండ్‌లో ఫీడింగ్ రూంను శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అర్చనరామ్‌లాల్‌గిల్డా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సాయిఅన్నపూర్ణ వృద్ధాశ్రమం ద్వారా ఏర్పాటు చేసిన పిల్లలకు పాలిచ్చే గది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వైస్‌చైర్మన్ నవాజుద్దీన్, వృద్ధాశ్రమం అధ్యక్షుడు పుల్లూరి సత్తయ్య, సామాజిక సేవకులు శ్రీనివాస్, ఉమారాణి, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

హరీష్‌రావు వ్యాఖ్యలపై నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న పీఆర్‌టీయూ తెలంగాణ నాయకులు

ఏసీసీ, మార్చి 8: ఉద్యోగ, ఉపాధ్యాయులపై అక్కసు వెళ్లగక్కుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని పీఆర్‌టీయూ తెలంగాణ జిల్లా శాఖ నాయకులు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో హరీష్‌రావు వ్యాఖ్యలను ఖండిస్తూ నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు బంధు డబ్బులు ఆపి ఏసీ రూంలలో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించిందని గురువారం హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగులకు సమయానికి జీతాలు ఇవ్వలేదని, డీఏ, పీఆర్‌సీ బకాయిలు, మెడికల్ బిల్లులు పూర్తిగా చెల్లించలేదని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం 1వ తేదీన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించడాన్ని ఓర్వలేక హరీష్‌రావు ఇలాంటి వ్యాఖ్యలకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం హరీష్‌రావు దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్,సూరినేని గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ, లక్ష్మీనారాయణరావు, సుధీర్, రాజేశ్వర్‌రావు, సాగర్ పాల్గొన్నారు. టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చక్రపాణి, రాజవేణులు హరీష్‌రావు వ్యాఖ్యలు సరికాదని ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ఉద్యోగులను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రైతులకు తాము వ్యతిరేకం కాద ని, రైతులకు, ఉద్యోగులకు సంబంధం ఏమిటో హరీష్‌రావు చెప్పాలన్నారు.

భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు : సీపీ



వేలాల గట్టు మల్లన్న స్వామికి పూజలు చేస్తున్న సీపీ, మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

జైపూర్, మార్చి 8 : వేలాల మల్లికార్జున స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లు చేశామని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి వేలాల మల్లికార్జున స్వామిని మంచిర్యాల డీసీపీ అశోక్‌కుమార్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లుతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ జాతరకు వచ్చిన భక్తులు బోనాలు వండి దీపాలు వెలిగించడం జరుగుతుందని, చుట్టు ఎండిన గడ్డి, ఆకులు ఉన్నాయని, అనుకొని ప్రమాదాలు జరిగే అవకాశాలున్నందున జాగారం చేసే భక్తులు దీపాలను గమనిస్తూ ఉండాలని సూచించారు.

ఆలయంలో దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతిస్తున్నామన్నారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. శ్రీరాంపూర్ సీఐ బన్సీలాల్, ఎస్ఐ ఉపేందర్ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ఆసిఫాబాద్, మార్చి 8: ఆసిఫాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్‌జడ్జి యువరాజ్, జూనియర్ సివిల్‌జడ్జి అనంతలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సతీష్‌బాబు, న్యాయవాది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షురాలు గాయత్రి, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే జిల్లాకేంద్రంలో మున్సిపాలిటీలో మహిళా కార్మికులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్‌సిబ్బంది సంతోష్, నాగేందర్, బాబు, శంకర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీసు సిబ్బందికి సన్మానం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ కె సురేష్‌కుమార్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువని ప్రపంచానికి వెలుగు చూపేది మహిళలేనన్నారు. పురుషులతో పోటీపడుతూ ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహిళలు పనిచేయడం గొప్ప విషయమన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళ అధికారులకు, సిబ్బందికి బెస్ట్ ఉమెన్ ఎంప్లాయ్ అవార్డు అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, సీఐ సతీష్, ఆర్ఐ పెద్దన్న, ఎస్సైలు సోనియా, తేజస్విణి, మహిళ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ఆసిఫాబాద్‌లో మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి యువరాజ్



మహిళా పోలీసు సిబ్బందితో ఎస్పీ సురేష్‌కుమార్

బెజ్జూరు: మండలంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ నాయ కుడు శ్రీవర్ధన్, టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులు, అంగన్ వాడీటీచర్లు, మహిళాఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో శంకర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రవికుమార్ పాల్గొన్నారు.

సిర్పూర్(యు): మండల కేంద్రంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆదిలాబాద్ ఎస్‌బీఐ అధికారి ఆత్రం సునీల్‌కుమార్ సౌజన్యంతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసి మహిళలకు మిఠాయిలు తినిపించారు.

మహిళాలకు పలువురు మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళాలు సమాజంలో సమానహక్కులు పొందాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీ చైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, గ్రామపటేల్ ఆత్రం ఆనంద్‌రావు, కనక శ్యాంరావు, కనక నాగోరావు, గోడం అమృత్‌రావు, ఆత్రం గంగారాం, మాజీసర్పంచ్ ఆత్రం ఓంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వాంకిడి: అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని శుక్రవారం మండలకేంద్రంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్‌నాయకులు, శివాలయంలో తుంబ్డె మహరాజ్ ఆధ్వర్యంలో మహిళలను సన్మానించారు. కార్యక్రమంలో మాజీసర్పంచు బండె తుకారాం, ఖమాన ఎంపీటీసీ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ, యూత్ అధ్యక్షుడు దుర్గం ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



బెజ్జూరులో మహిళా ఉద్యోగులను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు



వాంకిడిలో మహిళలను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హరీష్‌రావు వ్యాఖ్యలను ఖండించిన టీఎస్‌యూటీఎఫ్

ఆసిఫాబాద్, మార్చి 8: రైతుబంధు డబ్బులు ఆపి ఏసీ రూములలో కూర్చొనే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించిందంటూ మాజీ మంత్రి హరీష్‌రావు చేసిన వ్యాఖ్యలను టీఎస్‌యూటీఎఫ్ నాయకులు శాంతికుమారి, ఇందురావు ఖండించారు. ఇది రాష్ట్రఅభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న ఉద్యోగులను అవమానించడమే అని పేర్కొన్నారు. రైతుబంధుకు తాము వ్యతిరేకం కాదని కానీ రైతులకు ఉద్యోగుల జీతాలకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. ఇకనైనా ఇలా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు.

కేజీబీవీ పాఠశాలలో అధికారుల విచారణ

చింతలమానేపల్లి, మార్చి 8: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలకు చెందిన ఇంటర్మీడియట్ సెకండియర్ విద్యార్థులు గురువారం సాయంత్రం ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఆందోళన అనంతరం వారు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో విషయం తెలుసుకున్న సెక్టార్ డిస్ట్రిక్ కోఆర్డినేటర్ సుభాష్, డిస్ట్రిక్ట్ సైన్స్ ఆఫీసర్ మధుకర్, చైల్డ్‌లైన్ ఆఫీసర్ ప్రవీణ్ పాఠశాలకు చేరుకొని విద్యార్థు లతో విచారణ జరిపారు. విద్యార్థులు ఇక్కడే ఉండి పరీక్షలు రాయాల్సిందిగా సూచించగా తాము ఇక్కడ ఉండలే మని తాము ఇళ్లవద్దే ఉండి పరీక్షలు రాస్తామని విద్యా ర్థులు చెప్పారు. ఇన్‌చార్జి ఎస్‌వోను బదలీ చేస్తామని హామి ఇచ్చినప్పటికీ విద్యార్థులు పాఠశాలలో ఉండడానికి ఇష్టపడలేదు. దీనికి సంబంధించి పూర్తినివేదికతో ఉన్నతాధి కారులకు తెలియజేయనున్నట్లు వారు తెలిపారు.

ఘనంగా జల్కర్ దేవికి పూజలు

జైనూర్, మార్చి 8: మండలంలోని అల్లిగూడలో మహాశివరాత్రి వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం ఆదివాసులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆదిలాబాద్ ఎంపీ సీటు ఆశావహ అభ్యర్థి ఆత్రం భాస్కర్ గ్రామాన్ని సందర్శించారు. ఆదివాసులతో మాట్లాడారు. శివరాత్రి వేడుకలను పురస్కరించుకుని జల్కర్‌దేవి ఆలయంలోకి వెళ్లి పూజలుచేసి మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామపటేల్ ఉయిక చిత్ర, ఉయిక శాంరావ్, కోవ జైతు, జండాగూడ, లేండిజాల, జాంగూడ, అల్లీగూడ ఆదివాసులు పాల్గొన్నారు.

తిర్యాణిలో దొంగనోట్ల కలకలం



రూ.200 దొంగనోటు

తిర్యాణి, మార్చి 8: మండలంలో దొంగనోట్లు కలకలం సృష్టించాయి. వారం, పదిరోజులుగా మండలంలో దొంగనోట్ల చెలామణి కొనసాగుతోంది. కొంత మంది దళారులు దొంగనోట్లను చెలమణి చేస్తూ అమాయక ప్రజలను, వ్యాపారులను మోసం చేస్తున్నారు. ఇటీవల మండలంలో జరిగిన సమ్మక్క-సారలమ్మ జాతర నుంచి ఈ దొంగనోట్ల చెలమణి విచ్చలవిడిగా పెరిగిందని తెలుస్తోంది. దళారులు రూ.200 దొంగనోట్లను ఇటీవల ఓవ్యాపారికి అంటగట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇకనైనా సంబంధిత అధికారులు దొంగనోట్లపై ప్రత్యేకనిఘా ఏర్పాటు చేసి వాటిని చెలామణి చేస్తున్న వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

నేడు కేజీబీవీ ప్రారంభం

సిర్పూర్(టి), మార్చి 8: మండలకేంద్రంలో రూ.2.05 కోట్లతో నిర్మించిన కేజీబీవీ పాఠశాల, కళాశాల భవనాన్ని శనివారం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు ప్రారంభించనున్నట్లు ఇంజనీరింగ్ శాఖాధికారులు, ఎస్‌వో పేర్కొన్నారు.

రంజాన్‌కు ముస్తాబవుతున్న మజీద్‌లు

సిర్పూర్(టి), మార్చి 8: ఈనెల11 నుంచి ప్రారంభమయ్యే రంజాన్‌మాసానికి మండలకేంద్రంలోని మజీద్‌లను ముస్తాబు చేస్తున్నారు. ఈసందర్భంగా మజీద్‌లకు రంగులు వేస్తూ విద్యుత్‌దీపాలతో అలంకరిస్తున్నారు. అలాగే ప్రతిరోజు ప్రత్యేకప్రార్థనకు ఏర్పాట్లు చేస్తున్నారు.



సిర్పూర్(టి)లో ముస్తాబు అవుతున్న మజీదు

మాస్టర్ ప్లాన్ అమలయ్యేనా?

- సర్వే పూర్తి చేసిన డీడీఎఫ్ కన్సల్టెన్సీ
- అమలు కోసం నిరీక్షణ
- కొత్త ప్రభుత్వంపైనే ఆశలు



రద్దీగా ఉన్న మార్కెట్ ఏరియా(ఫైల్)


కాగజ్‌నగర్, మార్చి 8: మున్సిపాల్టీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణ మాస్టర్‌ప్లాన్‌ను రివైజ్ చేసి నూతనంగా అమలు చేసేందుకు 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉత్తర్వులను జారీచేసింది. కాగజ్‌నగర్ మున్సిపాల్టీలో మాస్టర్ అమలు చేసేందుకు సర్వేలు చేపట్టాలని ఢిల్లీకి చెందిన డీడీఎఫ్ కన్సల్టెన్సీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. 100మంది సిబ్బంది 30వార్డుల్లో ఆరు నెలలపాటు సర్వే చేశారు. అలాగే సమీపమండలాల జనాభాను పరిగణలోకి తీసుకున్నారు. 2040లో ఉండే పరిస్థితులపై అధ్యయనం చేశారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వార్డులను ఆధునీకరించటం, గల్లీరోడ్లను వెడల్పు చేయడం, కూడళ్ల ఆధునీకరణ తదితరాలను సూచించారు. ఈ నివేదికలను 2022లో అధికారులకు అందజేశారు. కానీ మాస్టర్‌ప్లాన్ ఇంతవరకు అమలుకు నోచుకోలేదు. ఈసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటమి పాలైంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కనీసం కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మాస్టర్ ప్లాన్ అమలు చేసి సౌకర్యాలు కల్పించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

నివేదిక పంపించాం..

-అంజయ్య, కమిషనర్, కాగజ్‌నగర్



మాస్టర్‌ప్లాన్ అమలు చేస్తే అయ్యే ఖర్చు ఎంత అన్నది ఉన్నతాధికారులకు నివేదిక పంపించాం. తదుపరి ఉత్తర్వులు రాగానే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.



హరహర మహాదేవ

- శివనామ స్మరణతో మారుమోగిన ఆలయాలు
- గోదావరి నదీ తీరాల వద్ద భక్తుల పుణ్య స్నానాలు
- వేలాల, బుగ్గ, కత్తెరసాల ఆలయాలకు తరలివచ్చిన భక్తులు
- పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం



మందమర్రిలో కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

మహాశివరాత్రి వేడుకలు జిల్లాలో వైభవంగా జరిగాయి. గోదావరి తీర ప్రాంతాల్లో ఉదయం నుంచే భక్తుల రద్దీ నెలకొంది. నదీ స్నానం ఆచరించిన అనంతరం సైకత లింగాలకు పూజలు చేశారు. జిల్లా కేంద్రంతోపాటు వేలాల, కత్తెరశాల, బుగ్గ ఆలయాలకు భక్తులు పోటెత్తారు. పలువురు భక్తులు ఉపవాసం, జాగారం ఉన్నారు. శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. లింగోద్భవ సమయంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొన్నారు.

మంచిర్యాల, మార్చి 8 (ఆంధ్రజ్యోతి): మహా శివరాత్రి పురస్కరించుకొని శైవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శుక్రవారం ఉదయం నుంచే భక్తులు ఆలయాల వద్ద బారులు తీరారు. జైపూర్ మండలం వేలాల గట్టు మల్లన్న ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే గుట్టపై మల్లన్న దర్శనం కోసం భక్తులు బారులు దీరారు. జిల్లా వాసులతోపాటు పొరుగు జిల్లాలు, మహారాష్ట్ర, హైదరాబాద్ నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. చెన్నూరులోని కత్తెరసాల మల్లన్న ఆలయానికి సైతం భారీగా భక్తులు వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల శివాలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించిన అనంతరం శివలింగాన్ని దర్శించి మొక్కులు చెల్లించు కున్నారు. బెల్లంపల్లి బుగ్గ గట్టు ఆలయంలో భక్తుల కోలాహలం నెలకొంది.

గోదావరి నదిలో పుణ్య స్నానాలు

నస్పూర్: మహాశివరాత్రి పురస్కరించుకుని సీతారాంపల్లి, నస్పూర్ గోదావరి నదిలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. సీతారాంపల్లి నదిలో వేలాది మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి ఇసుక లింగాలకు పూజలుచేశారు. అనంతరం గంగ భవాని శంకర దేవాలయాన్ని సందర్శించారు. రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ద్వారా భక్తులకు అల్పాహారాన్ని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేంసాగర్‌రావు, మున్సిపల్ ఛైర్మన్ సుర్మిళ్ల వేణు, వైస్ ఛైర్‌పర్సన్ గెల్లు రజితలతో పాటు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు. మున్సిపల్ పారిశుద్య సిబ్బంది చెత్తచెదారం తొలగిస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేశారు. నస్పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై రవికుమార్ పోలీస్ బందోబస్తు చేపట్టారు. ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. నాగార్జున కాలనీలోని అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవ్‌రెడ్డి అభిషేకం చేశారు.

దండేపల్లి: గూడెం, ద్వారక, లక్ష్మీకాంతపూర్, గుడిరేవు గోదావరి తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఉదయాన్నే భక్తులు కుటుంబ సమేతంగా నదీ స్నానం ఆచరించి గంగమ్మ తల్లికి పూజలు చేశారు. లక్ష్మీకాంతపూర్ ఆలయం వద్ద లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ చేశారు. గూడెం సత్యనారాయణస్వామి ఆలయంతోపాటు పలు ఆలయాలను భక్తులు సందర్శించారు. భక్తులు శివునికి ఉప వాస దీక్ష ఉండి ఆలయంలో, ఇంటి వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాలు, గోదావరి తీరాలు భక్తులతో కిటకిటలాడాయి. లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, దండేపల్లి స్టేషన్ హౌజ్ ఆఫీసర్ శ్యాముల్ పాల్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు పర్యవేక్షించారు.

ఇంటింటా గండ దీపం

మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో శుక్రవారం రాత్రి భక్తులు ఇంటి ఎదుట గండదీపాన్ని వెలిగించారు. గండ దీపం వెలిగించడంతో ఆరోగ్యం, ఐశ్వర్యం కలుగుతుందని భక్తుల నమ్మకం. యేటా శివరాత్రికి దీపం వెలిగించి పూజలు నిర్వహిస్తారు.

వేలాల జాతరకు పోటెత్తిన భక్తులు

జైపూర్: మహాశివరాత్రి పురస్కరించుకుని వేలాల గుట్టపై వెలిసిన గట్టు మల్లన్న జాతరకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. తెల్లవారుజామునే గోదావరి నదిలో స్నానమాచరించి గట్టుపై వెలిసిన గుట్ట మల్లన్నను దర్శించుకోవడానికి బారులు తీరారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు బోనాలు వండి గుట్ట మల్లన్న స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పలువురు తలనీలాలు సమర్పించారు. జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, సీఐ బన్సీలాల్ ఆధ్వర్యంలో భక్తులకు ఇబ్బందులు కలుగకుండా పోలీసు బందోబస్తు చేపట్టారు. క్యూలైన్‌లో నీడ కోసం టెంట్లను ఏర్పాటు చేశారు. పలు స్వచ్ఛంద సంస్థలు మంచినీరు, శీతల పానియాలు అందజేశారు. భక్తులు రాత్రి గుట్టపైనే జాగారం చేశారు.

మల్లన్న స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుటుంబ సమేతంగా గుట్టపై ఉన్న గట్టు మల్లన్న స్వామిని, గ్రామంలోని మల్లికార్జున స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే తులాభారం చేయించుకుని మొక్కులు చెల్లించారు. ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే గట్టు మల్లన్న స్వామి అని పేర్కొన్నారు. యేటా జాతరకు 3 లక్షల నుంచి 4 లక్షల మంది మొక్కులు చెల్లించుకుంటా రన్నారు. జాతరకు వచ్చే భక్తులకు విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. గుట్ట మల్లన్న ఆలయం వరకు రోడ్లు వేయాలని భక్తులు కోరుతున్నారని, ముఖ్యమంత్రితో మాట్లాడి రోడ్లు వేసి మంచి నీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. వివేక్ వెంట ఆయన సతీమణి సరోజ, కుమారుడు గడ్డం వంశీకృష్ణ ఉన్నారు. మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు గట్టు మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

చెన్నూరు: మహాశివరాత్రి పురస్కరించుకుని మండలంలోని కత్తెరసాల మల్లికార్జునస్వామి ఆలయంలో మల్లికార్జున స్వామి భ్రమరాంబిక దేవిల కల్యాణాన్ని వేద పండితులు వైభవంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గర్భగుడిలో నుంచి కల్యాణ మండపం లోకి తీసుకువచ్చారు. గణపతి, అభిషేక పూజలు చేశారు. అనంతరం వేద మంత్రాల మధ్య కల్యాణాన్ని జరిపించారు. కల్యాణంలో ఎమ్మెల్యే గడ్డం వివేక్‌వెంకటస్వామి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. వేద



వేలాలలో స్వామివారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

పండితులు ఎమ్మెల్యే దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరావడంతో సీఐ రవీందర్ బందోబస్తు నిర్వహించారు. ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు బోనాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేశారు. భక్తులకు ఇబ్బం దులు కలగకుండా ఆలయ ఈవో ముక్త రవి సౌకర్యాలు కల్పించారు.

ఉత్తర వాహినికి పోటెత్తిన భక్తులు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నూరు లోని పంచకోశ ఉత్తరవాహిని నది తీరానికి భక్తులు పోటె త్తారు. పుణ్యస్నానాలు ఆచరించేందుకు పట్టణ ప్రజలే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సం ఖ్యలో తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం గోదావరి తీరాన ఉన్న హనుమాన్ ఆలయం, పట్టణంలోని శివాలయం, జగన్నాథస్వామి, షిర్డీసాయిబాబా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చెన్నూరు సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వేమనపల్లి: మండలంలోని గ్రామాల్లో మహాశివరాత్రి వేడుకలు జరిగాయి. ప్రాణహిత నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి శివాలయాల్లో పూజలు చేశారు. భక్తులకు ఎంపీటీసీ సంతోష్‌కు మార్ అల్పాహారం, మజ్జిగ, మంచినీరు పంపిణీ చేశారు. జక్కెపల్లిలో శివపార్వతుల కల్యాణాన్ని జరిపించారు.

బుగ్గ జాతరకు పోటెత్తిన భక్తులు

బెల్లంపల్లి: మహాశివరాత్రి పురస్కరించుకుని కన్నాల పంచాయతీ పరిధిలో బుగ్గ రాజరాజేశ్వర స్వామి జాతర వైభవంగా జరిగింది. భక్తులు ఉదయం నుంచే తరలి వచ్చి క్యూలో నిల్చుని స్వామిని దర్శిం చుకుని పూజలు చేశారు. దర్శనానికి క్యూలైన్‌లలో ప్రజలు గంటల తరబడి నిల్చున్నారు. దీంతో వృద్ధులు, మహిళలు అసౌకర్యానికి గురై నీరసించిపోయారు. జాతరకు లక్షకు పైగా భక్తులు వచ్చారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సీఐలు, ఎస్‌ఐలు భారీ బందోబస్తు నిర్వహించారు. బుగ్గ రాజ రాజేశ్వర దేవాలయంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు ఆలయ కమిటీ నిర్వాహకులు, వేద పండితులు స్వాగతం పలికారు. ఎమ్మెల్యే స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించి పూజలు చేశారు. ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రత్యేక పూజలు చేశారు. చెన్నూరు ఎమ్మెల్యే కుమారుడు వంశీ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు కొందరు ఇష్టారాజ్యంగా గర్భగుడిలోకి వారి సన్నిహితులు, బంధువులను తీసుకువెళ్లడంతో భక్తులు ఇబ్బందులు పడ్డారు. పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు తాగు నీరు, మజ్జిగ, అల్పాహారం పంపిణీ చేశారు.

పట్టణంలోని టేకుల బస్తీకి చెందిన బొల్లి వంశీ సింగరేణి కార్మికుడు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదియోగి శివుడి విగ్రహ ప్రతిమను పేయింటింగ్ వేశాడు. కన్నాలలోని బుగ్గ రాజరాజేశ్వరి స్వామి దేవస్థానం ఎదుట హిందూ ఉత్సవ సమితి ప్రతిమను ఏర్పాటు చేయగా ఆకర్షణగా నిలుస్తుంది.

కోటపల్లి: మహాశివరాత్రి పురస్కరించుకుని శైవ క్షేత్రాలు భక్తులతో సందడిగా మారాయి. హరహర మహాదేవ నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉదయం నుంచే భక్తులు పారుపెల్లి, సిర్సా, నాగంపేట తదితర గ్రామాల్లోని శివాలయాల్లో పూజలు నిర్వహించారు. మరో వైపు గోదావరి పుణ్య స్నానాలకు ప్రత్యేక వాహనాల్లో చెన్నూరులోని ఉత్తరవాహినికి చేరుకున్నారు. పారుపెల్లి సమీపంలోని గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. సైకత లింగాలను ఏర్పాటు చేసి పూజలు చేశారు.

మంచిర్యాల కలెక్టరేట్/ ఏసీసీ: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయం, గోదావరి తీరంలోని గౌతమేశ్వర ఆలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాలు శివ నామస్మరణతో మార్మోగిపోయాయి. జిల్లా ప్రజలతో పాటు కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లా నుంచి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి కాలేజీ రోడ్డులోని గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఇండ్లలో శివపార్వతులకు బోనం వండి నైవేద్యం సమర్పించారు. విశ్వనాథ ఆలయంలో శివ పార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.

నెన్నెల: మహాశివరాత్రి పురస్కరించుకొని ఉదయం నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. దేవాలయాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. మండల కేంద్రంలోని గంగాధర దేవాలయం, నందులపల్లిలో మల్లన్న గుడి, ఆవడంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జంగాల్‌పేట శివారు అటవీ ప్రాంతంలోని గుడిచింతల మందల మల్లన్న జాతరకు భక్తులు పోటెత్తారు. ఒగ్గు పూజారులు పట్నాలు వేశారు. మల్లికార్జున భ్రమరాంబికల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. ఆవడంలో ఎంపీపీ సంతోషం రమాప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

అల్పాహారం పంపిణీ

ఏసీసీ: కాలేజీ రోడ్డు గోదావరి తీ ర ం లో



గౌతమేశ్వర ఆలయంలో భక్తుల పూజలు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులకు కొక్కిరాల రఘుపతిరావు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు సహ కారంతో అల్పాహారం పంపిణీ చేపట్టారు. డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొని భక్తులకు అల్పాహారం వడ్డించారు. మున్సిపల్ ఛైర్మన్ రావుల ఉప్పలయ్య, కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు తూముల నరేష్, బ్లాక్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, చిట్ల సత్యనారాయణ, గజ్జెల హేమలత పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గోదావరి తీరానికి వచ్చిన భక్తులకు పండ్లు, కందగడ్డలు, మంచినీరు పంపిణీ చేశారు. కౌన్సిలర్ నల్ల శంకర్, మాజీ మున్సి పల్ ఛైర్మన్ పెంట రాజయ్య, బోరిగం రాజారాం, భూమేష్, మెడిలైఫ్ డాక్టర్ కుమారస్వామిల సహకారంతో ఈ పంపిణీ చేపట్టినట్లు సంఘం నాయకుడు గొంగళ్ల శంకర్ తెలిపారు.

భీమారం: మహాశివరాత్రి పురస్కరించుకొని మండలంలోని భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి చెన్నూరులోని గోదావరి నదికి తరలి వెళ్లారు. పాలు, బెల్లంతో చేసిన బోనాన్ని స్వామి వారికి నైవేద్యంగా సమర్పించారు. ఇండ్ల ముంగిళ్లలో గండ దీపాలను వెలిగించి కుటుంబాల గండాలు తొలగిపోవాలని మొక్కుకున్నారు. పలువురు భక్తులు రాత్రి జాగారం చేశారు.

హాజీపూర్: ముల్కల్ల గోదావరి పుష్కరఘాట్ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. శివాలయంలో పూజలు చేశారు. పుష్కరఘాట్‌ను ఏసీపీ ప్రకాష్ పరిశీలించారు. ఎంపీడీవో మధుసూదన్, ఎంపీవో శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి సరిత, రూరల్ సీఐ అశోక్, ఎస్‌ఐ గోపతి సురేష్ గోదావరి తీరాన్ని పరిశీలించారు.

మందమర్రిరూరల్: చిర్రకుంట శివమల్లన్న ఆలయంలో శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. మండలంలోని భక్తులు మంచిర్యాలలోని గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేయడానికి తరలి వెళ్లారు.

శ్రీరాంపూర్: శివరాత్రిని పురస్కరించుకొని నస్పూర్ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గోదావరి నది ఒడ్డున మజ్జిగ, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు వెంకటరెడ్డి, రాఘవరెడ్డి, విజయ్‌పాల్ రెడ్డి, సమ్మిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

మందమర్రిటౌన్: పట్టణంలోని స్టేషన్ రోడ్డులో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందాంబాల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో కల్యాణం జరగగా ఆకునూరి లక్ష్మీనారాయణవీరలక్ష్మీ, సత్యనారాయణలీలావతి, రవీంద్రచారిదీపిక దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించారు. ఆలయ పూజారులు రమణాచార్యులు, శశికుమారచారి, సిద్దాంతశర్మ, సంఘం సభ్యులు పాల్గొన్నారు. మూడో జోన్‌లోని శివాలయం, అంగడి బజార్‌లోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. శివపార్వతుల కల్యాణాన్ని నిర్వహించారు. అంగడి బజార్‌లోని శివాలయంలో మందమర్రి సీఐ శశిదర్‌రెడ్డి అభిషేకం చేశారు. మార్కెట్‌లో పూజా సామగ్రికి గిరాకీ పెరిగింది. మార్కెట్‌లోకి వాహనాలు వెళ్లకుండా పోలీసులు బారీకేడ్లు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ అంత రాయం కలుగకుండా సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్‌ఐ రాజశేఖర్‌లు చర్యలు తీసుకున్నారు.

జన్నారం: చింతగూడ, బాదంపల్లి,ధర్మారం, కలమడుగు గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు.



మంచిర్యాల గోదావరిలో స్నానమాచరిస్తున్న భక్తులు





ద్వారకలో పండ్లు కోనుగోలు చేస్తున్న భక్తులు



ద్వారక శివాలయంలో భక్తులు



కోటపల్లిలో భక్తుల పుణ్యస్నానాలు



చెన్నూరులో స్వామి వారి దర్శనానికి బారులు తీరిన భక్తులు



దండేపల్లిలో ఇంటి ఎదుట గండ దీపం వెలిగిస్తున్న భక్తులు



గూడెం గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తజనం



వేలాలలోగుట్టపై ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి కుటుంబ సభ్యుల పూజలు



గూడెం గోదావరి నదిలో గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు



నస్పూర్ సీతారాంపల్లి వద్ద అల్పాహారం పంపిణీ చేస్తున్న డీసీసీ అధ్యక్షురాలు సురేఖ



బుగ్గ జాతరలో పట్టు వస్త్రాలతో వస్తున్న ఎమ్మెల్యే గడ్డం వినోద్



కత్తెరసాలలో శివ పార్వతుల కల్యాణంలో ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి దంపతులు



బుగ్గ జాతరకు వచ్చిన భక్తులు



ముల్కల్ల పుష్కరఘాట్‌ను పరిశీలిస్తున్న ఏసీపీ ప్రకాష్

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఇంటి డాక్యుమెంట్ పడిపోయినది

నూతుల లక్ష్మి బాయి W/o నూతుల భీమారెడ్డి, గ్రా. దీపాయిగూడ, మం.జైనథ్ నాయొక్క ఇంటి నెం. 7-7-51/1A, విద్యానగర్ కాలనీ, ఆదిలాబాద్ గల డాక్యుమెంట్ దీపాయిగూడ నుండి జైనథ్ వెళ్ళేమార్గములో పడిపోయినది.

AJZ-000

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మింపబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల
సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్
సెల్ : 99854 08147